B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం మే 8, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# ఉగ్ర తండాలపై ‘రక్త సిందూరం’

**అమాయక మహిళల నుదుటి నుంచి ముష్కరులు తుడిచేసిన సిందూరం వారి పాలిట రక్తసిందూరమే అయింది. దెబ్బతిన్న పులి పంజా విసిరితే ఎలా ఉంటుందో పాక్‌కు, దాని ప్రేరేపిత ఉగ్ర ముఠాలకు తెలిసొచ్చింది. పహల్గాం ఉగ్ర దాడికి భారత్ అంతకంతా బదులు తీర్చుకుంది. పాక్, పీఓకేల్లోని 9 ప్రాంతాలపై సైన్యం విరుచుకుపడింది. లష్కరే, జైషే వంటి ఉగ్ర సంస్థల ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను సమూలంగా తుడిచిపెట్టింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి ‘ఆపరేషన్ సిందూర్’ను దిగ్విజయంగా పూర్తి చేసింది. ‘జైహింద్’ అంటూ పహల్గాం మృతులకు ఘనంగా నివాళులు అర్పించింది.**

పహల్గాం ఉగ్ర దాడికి పక్షం రోజుల్లోనే భారత్ బదులు తీర్చుకుంది. అమాయక పర్యాటకులను పాశవికంగా పొట్టన పెట్టుకున్న ఉగ్ర ముష్కరులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం నేర్పింది. వారిని ప్రపంచం అంచుల దాకా వేటాడైనా కలలో కూడా ఊహించనంత కఠినంగా శిక్షిస్తామన్న ప్రధాని ప్రతిజ్ఞను సైన్యం దిగ్విజయంగా నెరవేర్చింది. ప్రతీకార దాడుల విషయంలో పూర్తి స్వేచ్ఛనిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంది.




## పాక్ ఉగ్ర తండాలపై విరుచుకుపడ్డ భారత్

## 100మందికి పైగా ఉగ్రవాదులు హతం

- ‘పహల్గాం’కు బదులు తీర్చుకున్న భారత్
- ‘ఆపరేషన్ సిందూర్’తో గర్జించిన సైన్యం
- ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సంయుక్త ఆపరేషన్
- విరుచుకుపడ్డ క్షిపణులు, బాంబులు, డ్రోన్లు
- జైషే, లష్కరే ప్రధాన స్థావరాలు ధ్వంసం
- పదుల కొద్దీ ఉగ్ర శిక్షణ కేంద్రాలు కూడా
- మనందరికీ ఎంతో గర్వకారణం: మోదీ

2లో




## పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా ‘ఆపరేషన్ సిందూర్’ ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు.



2లో

## అజార్ కుటుంబసభ్యులు హతం

**10 మంది మరణించారని స్వయంగా ప్రకటించిన జైషే చీఫ్**

**బహావల్పూర్‌లో భారత దాడిలో మరో నలుగురు హతం**

లాహోర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో

పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక మెరుపు దాడులు చేసింది. అంతర్జాతీయ ఉగ్రవాదులు మౌలానా మసూద్ అజర్ సారథ్యంలోని జైషే మహ్మద్, హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని లష్కరే తొయిబాతో పాటు హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్ర తండాల వెన్ను విరిచింది. వాటి ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను కూడా నేలమట్టం చేసేసింది.



### అత్యవసర సేవల ఉద్యోగుల

# ‘సెలవులు రద్దు’

- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ సమీక్ష
- మంత్రులు, అధికారులంతా హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేయొద్దు
- మనమంతా సైన్యంతోనే అన్న సందేశం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి
- కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలకు సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యవసర సేవలు అందించే అన్ని విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకుని హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించింది. పాకిస్తాన్‌లో ఉగ్రవాద

మిగతా 2లో

## ఈసారి అధికారం మనదే

- చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదు
- సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారు: వైఎస్ జగన్
- చంద్రబాబు ప్రభుత్వం హామీల అమల్లో ఘోరంగా విఫలమైంది
- కూటమి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు
- పార్టీ కార్యకర్తలపై చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలను చూస్తుంటే చాలా బాధేస్తోంది

2లో

## గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

- కృష్ణా, గోదావరి బోర్డులకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై సుప్రీంకోర్టు
- ప్రాజెక్టులు అప్పగించాలని 2021లో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ
- గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేసిన తెలంగాణ
- ఈ పరిస్థితిలో స్టే ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీం స్పష్టీకరణ
- తదుపరి విచారణ జూలై 28కి వాయిదా



# ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

- నేను నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటా..
- టెక్నాలజీ గురించి తెలుసుకుంటా
- స్వర్ణాంధ్ర, జీఎస్‌డీపీపై చంద్రబాబు సమీక్ష
- ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్
- జనాభా నిర్వహణపై త్వరలో ప్రత్యేక విధానం

అమరావతి, ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉద్యోగులందరూ నైపుణ్యాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు, కానిస్టేబుల్

మిగతా 2లో

# ఉగ్ర తండాలపై 'రక్త సిందూరం'

(మొదటి పేజీ తరువాయి)

'ఆపరేషన్ సిందూర్' పేరిట 25 నిమిషాల దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో, అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ నిర్వహించాయి. ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్‌తో వైమానిక దళం, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులతో ఆర్మీ ద్విముఖ వ్యూహంతో ఏక కాలంలో దాడులకు దిగాయి. అత్యాధునిక స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ప్రెసిషన్ బాంబులు, గైడెడ్ బాంబ్ కిట్లు, ఆత్మాహుతి డ్రోన్లతో 9 ఉగ్రవాద శిబిరాలను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. వీటిలో ఐదు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉండగా నాలుగు స్వయానా పాక్ గడ్డ మీదే ఉండటం విశేషం! బాలాకోట్ దాడుల మాదిరిగా పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మన ఎయిర్‌ఫోర్స్ అమ్ములపొదిలోని అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు సరిహద్దులకు ఇవతలి నుంచే అరగంట లోపే పని ముగించేశాయి.

అర్ధరాత్రి 1:05కు మొదలైన దాడులు 1:30కు ముగిశాయి. ఆ వెంటనే 1:44 గంటలకు రక్షణ శాఖ ప్రకటన విడుదల చేసింది. "కాసేపటి క్రితం ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. పాక్, పీఓకేల్లో నుంచి భారత్‌పై ఉగ్ర దాడులకు వ్యూహరచన చేసిన ఉగ్రవాద మౌలిక వ్యవస్థలపై దాడులు చేశాం. ఉద్రిక్తతలకు తావులేని రీతిలో, పూర్తి కచ్చితత్వంతో కేవలం ఉగ్ర శిబిరాలను మాత్రమే ధ్వంసం చేశాం. పాక్ సైన్యాన్ని, సైనిక వ్యవస్థలను, పౌరులను ఏ మాత్రమూ లక్ష్యం చేసుకోలేదు. లక్ష్యాల ఎంపిక, దాడిలో ఆ మేరకు పూర్తి సంయమనం పాటించాం" అని వెల్లడించింది.

"ఈ రోజు మనం చరిత్ర సృష్టించాం. భారత్ మాతా కీ జై" అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "పహల్గాం బాధితులకు న్యాయం జరిగింది. జైహింద్" అని సైన్యం పేర్కొంది. దాడుల వీడియోను ఎక్స్‌లో ఉంచింది. మృతుల్లో జైషే చీఫ్ అజర్ కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు. దీన్ని అజర్ కూడా ధ్రువీకరించాడు. జైషే ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడుల్లో వారితో పాటు తన నలుగురు సన్నిహిత




సహచరులు కూడా మరణించినట్టు చెప్పుకొచ్చాడు. పాక్ ప్రేరేపిత ఉగ్ర తండాల పీచమణచేలా అద్భుతంగా సాగిన సైనిక చర్య భారతీయులందరికీ గ్వకారణమంటూ ప్రధాని మోదీ ప్రస్తుతించారు.

భారత దాడుల్లో 26 మందే మరణించారని, 46 మందికి పైగా గాయపడ్డారని పాక్ చెప్పుకుంది. సరైన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామంటూ తొలుత ప్రగల్భాలకు దిగినా కాసేపటికే దిగొచ్చింది. గట్టి ప్రతి చర్యలు తప్పవంటూ బీరాలు పలికిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, 'ఇప్పటికైనా ఉద్రిక్తతలు పెరగకుండా భారత్ చూస్తే మేమూ సహకరిస్తాం' అంటూ సాయంత్రానికల్లా మాట మార్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో బైసారన్ మైదానంలో 26 మంది పర్యాటకులను లష్కరే ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపడం తెలిసిందే.

**అద్భుత నైపుణ్యం దాడులపై నిపుణులు**

సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును రక్షణ నిపుణులు ఎంతగానో కొనియాడుతున్నారు. ఉగ్ర శిబిరాల పరిసరాల్లోని నివాసాలు తదితరాలకు ఏమాత్రమూ నష్టం జరగకుండా, కేవలం లక్ష్యాలను మాత్రమే నేలమట్టం చేస్తూ అత్యంత కచ్చితత్వంతో దాడులు జరపడం అద్భుతమని చెబుతున్నారు. "పాక్ సైనిక స్థావరాలు, కీలక మౌలిక వ్యవస్థల వంటివాటి జోలికే వెళ్లకుండా సంయమనం పాటించడం నిస్సందేహంగా అద్భుతమైన దౌత్య ఎత్తుగడే. తద్వారా ప్రతీకార దాడులకు దిగేందుకు పాక్‌కు ఎలాంటి సాకూ లేకుండా పోయింది.

పైగా 9 ఉగ్ర శిబిరాల్లో 4 స్వయానా పాక్ భూభాగంలోనే ఉండటంతో ఆ తండాలను దాయాది ఇప్పటికీ పెంచి పోషిస్తోందని నిర్ద్వంద్వంగా నిరూపణ అయింది. దాంతో పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. అంతర్జాతీయ సమాజం ముందు మరోసారి ధూర్త దేశంగా మిగిలింది" అని వారు వివరించారు. దాడులు చేసిన ప్రాంతాల్లో కొన్ని సరిహద్దుల నుంచి ఏకంగా 100 కి.మీ. లోపల ఉండటం విశేషం. తద్వారా పాక్‌లో ఏ లక్ష్యాన్నైనా, ఎప్పుడైనా అత్యంత కచ్చితత్వంతో ఛేదించే సత్తా తనకుందని భారత్‌కు మరోసారి నిరూపించింది.

**25 నిమిషాలు.. 9 లక్ష్యాలు**

దాడుల విషయంలో సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పక్కాగా వ్యవహరించి అత్యంత విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. నిఘా వర్గాలు పక్షం రోజుల పాటు నిరంతరాయంగా శ్రమించి లష్కరే, జైషే తదితర ఉగ్రవాద సంస్థ శిబిరాలతో పాటు ప్రధాన కార్యాలయాల ఆనుపానులను పక్కాగా సేకరించాయి. వాటి ఆధారంగా ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగాయి. సరిహద్దులకు ఆవల క్షిపణి నిరోధక వ్యవస్థలు తదితరాలతో కాచుకుని కూచున్న శత్రు సైన్యం అంచనాలకు అందకుండా వ్యవహరించాయి. సరిహద్దులు దాటకుండానే ఆపరేషన్ నిర్వహించాయి. మురిద్కే, బహావల్‌పూర్‌ల్లోని లష్కరే, జైషే ప్రధాన స్థావరాల్లో ఒక్కోచోట కనీసం 30 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## 'సెలవులు రద్దు'

శిబిరాలపై మంగళవారం అర్ధరాత్రి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల నేపథ్యంలో మనమంతా సైన్యంతో ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదని అన్నారు. మీడియా, సోషల్ మీడియాలో ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

**ప్రజల కోసం 24/7 టోల్ ఫ్రీ నంబర్**

'సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ వెంటనే ఏర్పాటు చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మూడు కమిషనరేట్లకు సంబంధించిన సీసీటీవీలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి వచ్చి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి.

**రక్తం, ఆహారం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి**

బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇందుకోసం రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలి. అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు ఆస్పత్రుల్లో పడకల అందుబాటుపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలి. ఆహార నిల్వలు కూడా తగినంత ఉండేలా చూడాలి. సైబర్ దాడులు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. ఫేక్ న్యూస్ ప్రచా రం చేసే వారిపై ఉక్కు పాదం మోపాలి. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో ఆందోళన మరింత పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రత పెంచాలి. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల దగ్గర కూడా భద్రత పెంచాలి. నగరంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

## గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి పరీవాహకంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణను కృష్ణా నదీయాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ)కు అప్పగించాలని ఆదేశిస్తూ 2021 జూలై 15న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై ప్రస్తుత పరిస్థితిలో స్టే విధించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ గతంలో తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన డివిజన్ బెంచి విచారణ జరిపింది. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి ఉన్న వాటాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు గాను అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం 1956లోని సెక్షన్ 3 కింద కృష్ణా ట్రిబ్యునల్%-%2కు కేంద్రం అదనపు మార్గదర్శకాలు (టీఓఆర్) జారీ చేసిన నేపథ్యంలో అంతకు ముందు జారీ చేసిన గెజిట్‌పై స్టే విధించాలని తెలంగాణ తరపు న్యాయవాది వాదించారు. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఎందుకు స్టేను కోరుతున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించగా, గెజిట్ ఇంకా అమల్లోకి రాలేదని బదులిచ్చారు. 'అమల్లోకి రానప్పుడు స్టే ఎందుకు? అలాంటి ఉపశమనం ఇవ్వలేము'అని కోర్టు స్పష్టం చేసింది.

## పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా 'ఆపరేషన్ సిందూర్' ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు. పెళ్లయిన ఆరు రోజులకే నూరేళ్లూ నిండిన భర్త మృతదేహం వద్ద ఆమె ఆక్రందన అందరినీ కలచివేసింది. ఉగ్రవాదులు అమాయక మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేసినందున ప్రతీకార చర్యకు ఆ పేరే బాగుంటుందని సూచించినట్టు కేంద్ర వర్గాలు తెలిపాయి. దాడుల విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ఆ యన, ఆపరేషన్‌ను ఆద్యంతం పర్యవేక్షించారు.

ప్రధాని మోదీ సారథ్యంలో బుధవారం కీలక సమావేశాలు జరిగాయి. తొలుత కేంద్ర కేబినెట్, అనంతరం భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ (సీసీఎస్) భేటీ అయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌ను ముక్త కంఠంతో అభినందిస్తూ కేబినెట్ తీర్మానం ఆమోదించింది. మన సైన్యం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. దాడులు జరిపిన తీరును కొనియాడారు. మరోవైపు కేంద్రం గురువారం ఉదయం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

## అజార్ కుటుంబసభ్యులు హతం

లాహెూర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో ఉగ్రసంస్థ జైషే మొహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన కుటుంబంలో పది మంది హతమయ్యారు. ఈ వివరాలను స్వయంగా ఆయనే పాకిస్తాన్ మీడియాకు వెల్లడించినట్లు సంబంధిత ప్రకటన పేర్కొంది. బహావల్పూర్‌లోని జామియా మసీద్ సుభాన్ అల్లాహ్ శిబిరం సముదాయంపై భారత్ జరిపిన క్షిపణి దాడిలో అజార్ సోదరి, ఆమె భర్త, అజార్ మేనల్లుడు, అతని భార్య, మరో మేనల్లుడు, ఉమ్మడి కుటుంబంలోని ఐదుగురు చిన్నారులు చనిపోయారు. వీరితోపాటే అజార్‌కు అత్యంత సన్నిహితమైన వ్యక్తి, అతని తల్లి, మరో ఇద్దరు వ్యక్తులూ మరణించారు. ఈ దాడిలో గాయపడిన వారిని దగ్గర్లోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. 1999లో ఐసీ%-%814 విమానాన్ని హైజాక్ చేశాక దానిని విడిచిపెట్టాలంటే అజార్‌ను వదిలేయాలని హైజాకర్లు డిమాండ్‌చేయడం, తప్పని పరిస్థితుల్లో అజార్‌ను జైలు నుంచి వదిలేయడం తెల్సిందే. విడుదలైన నాటి నుంచి అజార్ పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలను ఉధృతం చేశాడు. సుభాన్ శిబిరం అలియాస్ ఉస్మానో అలీ క్యాంపస్‌గా పిలుచుకునే ఈ ప్రాంగణాన్ని జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయంగా అజార్ వినియోగించుకుంటున్నాడు. 18 ఎకరాల ఈ ప్రాంతం నుంచే జైషే ఉగ్రసంస్థలోకి కొత్త వాళ్ల రిక్రూట్‌మెంట్లు, విద్వేష బోధన, శిక్షణ, నిధుల సేకరణ తదితర కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. 2019 మేలో అజార్‌ను ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది.

## ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

నుంచి డీజీపీ వరకు అందరూ నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రణాళిక, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. 'నేను కూడా నిత్యం మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై దృష్టి పెడతాను. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనతో ఎలాంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటాను. ప్రతి ఉద్యోగి శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా, నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందిస్తామని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన నివేదికలు ఒకటి జూన్ నాటికి, మరొకటి సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు.దకీలక విధానాలైన జీరో పావర్టీ పీ4, జనాభా నిర్వహణ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తవుతాయని అధికారులు చెప్పారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్లు నెలకొల్పేందుకు 143 స్థలాలు గుర్తించారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన రాష్ట్రస్థాయి కమిటీ వేస్తారు. దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, సాధికార బృందాలతో పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

## నగరంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీ, బాంగ్లాదేశీయులను బహిష్కరించాలని కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి బిజెపి శ్రేణుల వినతి






సికింద్రాబాద్,వార్త మిర్రర్ మే 7... హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలో అక్రమంగా నివసిస్తున్నట్లు ఆరోపించబడిన పాకిస్తాన్ జాతీయులు, బంగ్లాదేశ్ అనుమానిత ఉనికిపై మీ తక్షణ దృష్టిని సారించి వారిని బహిష్కరించాలని బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. పహల్గామ్ ఉగ్రదాడి ఈ హేయమైన చర్య పట్ల దేశ ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు జి భరత్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల పేర్కొన్నారు. సారంగపాణి పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో పాకిస్థాన్ చర్యలకు వ్యతిరేకంగా పలు దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, పరిపాలన అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారన్నారు. ఏదైనా సంభావ్య అంతర్గత బెదిరింపులను గుర్తించడం మరియు వాటికి వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారా ప్రజల భద్రతను నిర్ధారించడం అత్యవసరం. కొంతమంది వ్యక్తులు, బహుశా పాకిస్తానీ మూలానికి చెందినవారు మరియు చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ లేనివారు, నగరంలోని కొన్ని ప్రాంతాలలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నారని, ఇది తీవ్రమైన భద్రతా ప్రమాదాలను కలిగిస్తుందని ప్రజల్లో ఆందోళనలు పెరుగుతున్నాయన్నారు.ఈ పరిస్థితుల దృష్ట్యా, అటువంటి అక్రమ నివాసితులు అనుమానం ఉన్న ప్రాంతాల్లో కార్డన్ మరియు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డులు, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, ప్రయాణ పత్రాలు మరియు నివాస స్థితి వంటి గుర్తింపు యొక్క సరైన ధృవీకరణ తప్పనిసరిగా నిర్వహించబడాలని చట్టవిరుద్ధమైన నివాసితులు ఎవరైనా చట్టానికి అనుగుణంగా కఠినంగా వ్యవహరించాలన్నారు..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేగంగా నిర్ణయాత్మకంగా వ్యవహరించి హైదరాబాద్ యొక్క భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి పరిపాలనపై మాకు నమ్మకం ఉందన్నారు. సంబంధిత అధికారులకు మీ తక్షణ దిశానిర్దేశం ఎంతో అభినందనీయం అన్నారు. సత్వర చర్య పౌరులకు గొప్ప ఉపశమనాన్ని నైతిక మద్దతునిస్తుందన్నారు. కుటుంబాలతో వారి ఇంట్లో సంతోషంగా జీవించే హక్కును అందిస్తుంది. నేను మీ సమయాన్ని పరిశీలనను అభినందిస్తున్నాను అని జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ కాశ్మీర్ ఆక్రమిత ప్రాంతంలో పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టి కరిపించిన భారత్ సైనికులకు సెల్యూట్ చేసి సికింద్రాబాద్ పార్టీ సెంటర్ నందు పటాకులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. జాతీయ జెండాలతో బీజేపీ జెండాలతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బండ కార్తిక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివాజీ, పూస రాజు, కార్పొరేటర్లు కొంత దీపిక నరేష్, చీర సుచిత్ర శ్రీకాంత్,కేతినేని సరళ, సుప్రియ నవీన్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, శ్రీశైలం గౌడ్, రామ్ రెడ్డి, భాస్కర్ గిరి, శారద మల్లేష్, ప్రకాష్ గౌడ్, నెమలి ఆనంద్, ప్రభు గుప్తా, జయపాల్ రెడ్డి, రఘునాథ్, విద్యాదేర్ రెడ్ట్, సందీప్, ప్రతాప్, తదితరులు పాల్గొని విజయోత్సవాల్లో సంబరాలు చేసుకున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 7 :( వార్త మిర్రర్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గా హరి ప్రసాద్ హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు

## సీహెచ్.మంగమ్మకు గణితంలో పీ.హెచ్.డీ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్. మంగమ్మ డాక్టరేట్ కు అర్హత సాధించారు.'నిలువు పోరస్ ప్లేట్ అంతటా మాగ్నెటోహైడ్రోడైనమిక్ ద్రవ ప్రవాహం యొక్క వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రభావం' అనే అంశంపై ఆమె అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సిద్దులు మల్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ మంగమ్మ అయస్కాంత ప్రభావంలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహాల సంక్లిష్ట ప్రవర్తనను అన్వేషించినట్టు తెలిపారు. ఆమె అధ్యయనం అస్థిర, స్థిరమైన మాగ్రెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్డీ) ప్రవాహాలపై దృష్టి పెట్టి, స్నిగ్ధత విక్షేపణ, రసాయన ప్రతిచర్యలు, సోరెట్, డుఫోర్ ప్రభావాలు, రేడియేషన్, వేరియబుల్ ద్రవ లక్షణాలు, స్తరీకరణ వంటి పారామితులను కలుపుకున్నట్టు పేర్కొన్నారు.సారూప్ పరివర్తనలు, పరిమిత మూలక పద్ధతి, రంజ్-కుట్టా షూటింగ్ పద్ధతి వంటి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి, ఈ పరిశోధన వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లపై వివిధ భౌతిక పారామితుల ప్రభావంపై విలువైన అంతర్దృష్టులను అందించినట్టు వివరించారు.డాక్టర్ మంగమ్మ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## అంగరంగ వైభవంగా వాసవి అమ్మవారి జయంతి.






కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మే 7.

కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా కోరుట్ల వాసవి ఆలయంలో వైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు ఆధ్వర్యంలో మొదట వాసవి అమ్మ వారి ఉత్సవమూర్తికి ఫల పంచామృతాభిషేకాలను అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హవన కార్యక్రమం, వాసవి అమ్మవారి పారాయణం, కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి పూలు, పండ్లు, వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున వైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బుడికె శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్, వెంకటేశ్వర దేవాలయ డైరెక్టర్ నేతి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు నీలి కాశీనాథ్, నీలి మధు, వనిత క్లబ్ కార్యదర్శి ముత్యపు మంజుల, కోశాధికారి గుడిసె శివజ్యోతి, ఆవోపా అధ్యక్షులు కోటగిరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సమర్థవంత సేవలు అందించండి...
## సత్వర న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలి

### వాడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ (దామరచర్ల) మే 7:-( వార్త మిర్రర్) బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ వాడపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది యొక్క పని తీరు, పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, స్టేషన్ రైటర్, లాకప్, ఎస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలన్నారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అలాగే గ్రామ పోలీసు అధికారులు ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం అవుతూ కొత్త వ్యక్తుల కదలికలు,సైబర్ నేరాలపట్ల అవగాహన సి.సి.టి.విల ప్రాముఖ్యత పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేరాలనియంత్రణ అదుపుకు కృషి చేయాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా రాత్రి,పగలు గస్తీ నిర్వహించాలని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల పైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మిర్యాలగూడ డిఎస్పి కే. రాజశేఖర రాజు,రూరల్ సి.ఐ పి.యన్.డి ప్రసాద్, వాడపల్లి యస్. ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## గణేష్ టెంపుల్ కమిటీలో గత కొన్ని ఏళ్ల నుండి స్థానిక కాలనీ వాసులకు దక్కని చోటు

**వనస్థలిపురం ఫేస్-1, ఫేస్-2 నివాసితులు మాత్రమే కమిటీ సభ్యులుగా ఉండాలి**

**వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన స్థానిక కాలనీ వాసులు**




ఎల్బీనగర్, 7 మే: ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ వనస్థలిపురం ఫేస్ 1, ఫేస్ 2 కాలనీలో ఎంతో చరిత్ర కలిగినటు వంటి పురాతన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ కమిటీలో దాదాపు 20 ఏళ్ల నుండి కొంత మంది కమిటీ సభ్యుల గుత్తాధిపత్యంలో నడుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులపై గత కొన్ని రోజులుగా అనేక విమర్శలు వస్తున్నాయి. దాదాపు 40 ఏళ్ల క్రితం నిర్మితమైనటువంటి అతి పురాతమైన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం పాలకమండలి తీరుతో ఆరోపణలకు నేడు కేంద్ర బిందువుగా మారింది. గడిచిన 25 సంవత్సరాలుగా ఆలయ కమిటీలో స్థానిక కాలనీవాసులకు చోటు దక్క పోవడం, ఆలయ కమిటీలో జరుగుతూ అవినీతికి ఆజ్యం పోసిందన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని నిబంధన ప్రకారం జరిగితే వివరాలు వెల్లడించడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు వెనుకంజ వేయడంలో అంతర్యం ఏమిటి అని కాలనీవాసులు ఆరోపణ గుప్పిస్తున్న సందర్భంలో ప్రస్తుత ఆలయ కమిటీ ప్రతినిధులు రాజకీయ రంగు పులిమి తప్పించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని స్థానిక కాలనీవాసులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ కొన్ని సంవత్సరాలుగా కాలానుగుణంగా ఆలయం కమిటీలో వనస్థలిపురం ఫేస్ వన్, ఫేస్ టు కాలనీ వాసులకు చోటు దక్కకపోవడంతో అసలేం జరుగుతుందోనన్న సందేహం కాలనీ వాసులలో వ్యక్తం అవుతుంది. ఆలయ నిర్మాణ దశలో ఉన్నప్పుడే అప్పటి కాలనీ పెద్దలు కొన్ని కీలక అంశాలను అప్పట్లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆ కీలక అంశాల్లో ప్రధానంగా ఆలయ కమిటీలో కేవలం వనస్థలిపురం ఫేస్ 1, ఫేస్ 2 కాలనీ వాసులకు మాత్రమే కమిటీలో చోటు ఉండాలనేదే ప్రధాన అంశం. కానీ నేడు జరుగుతున్న తీరు అందుకు విరుద్ధంగా నడుస్తుందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు . దాదాపు గడిచిన 25 సంవత్సరాలుగా ఆలయ కమిటీలో స్థానికులకు చోటు దాక్కకపోవడమేమిటి అని ప్రశ్నిస్తున్నారు. పురాతన దేవాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు రావడంతో పాటు ప్రత్యేక పూజల సమయంలో దాతలు ముందుకు వచ్చి సేవాగుణంతో దేవుడికి సేవ చేయడంతో పాటు విరాళాలు అందించడం ఆలయంలో నిత్య కృత్యం. కొంత మంది చేతుల్లోనే ఆలయ నిర్వహణ ఉండడంతో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని కాలనీ వాసులు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు స్థానిక కార్పొరేటర్ కు వినతి పత్రం కూడా అందజేశారు. దీంతో పాటు ఆలయ సముదాయంలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసినటువంటి హద్దులను సైతం చెరిపేసి కొత్త నిర్మాణాలు చేపట్టడం ఒకటైతే నిర్మాణం చేపట్టినటు వంటి వ్యాపార సముదాయాల కేటాయింపుల్లో గోల్ మాల్ జరిగిందనేది స్థానికుల ఆరోపణ. నిబంధన విరుద్ధంగా వ్యాపార సముదాయాలు నిర్మించడంతో పాటు కేటాయించడంలో కొంత మంది ఆలయ కమిటీలో చోటు దక్కించుకున్నటు వంటి ప్రముఖులు బినామీల పేర్లతో వ్యాపార సముదాయాలను దక్కించుకొని ఇతరులకు పెద్ద ఎత్తున కిరాయిలకు ఇచ్చుకొని అధిక మొత్తంలో లాభాలు ఆర్జిస్తున్నట్లు కాలనీవాసులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ అవినీతి ఆరోపణలు గతంలోనే అనేక పత్రికల్లో పతాక శీర్షిక వచ్చినప్పటికీ కాలనీ వాసులకు ఏ విధమైనటు వంటి లెక్కలు చూపక పోవడం ఆరోపణలకు ఆజ్యం పోసినట్లయింది.అనేక సందర్భాల్లో కాలనీ వాసులు ఆలయ కమిటీలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని ఎన్నో సందర్భాల్లో ప్రతిపాదనలు చేసినప్పటికీ ఆలయ కమిటీ బృందం పెడచెవిన పెట్టడం వెనుక అంతర్యం ఏమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అనేక ఆరోపణలు గుప్పిస్తున్న సందర్భంలో బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన ఆలయ కమిటీ కాలనీ వాసుల సమక్షంలో వచ్చిన ఆరోపణలపై నివృత్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని స్థానికుల భయపడుతున్నారు . కానీ అలా జరిగినట్లు ఎక్కడ కూడా ఆ సందర్భాలు లేవనే చెప్పాలి. ఒకానొక దశలో గతంలో రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ రద్దు అయిన సమయంలో కె.లక్ష్మయ్య, సోమసుందరం, జగదీష్ కుమార్ తదితర పెద్దల అధ్యక్షతన కాలనీవాసుల సమక్షంలో జరిగిన తీర్మానానికి కట్టుబడి, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పాలకవర్గం మార్పు జరగాలని, కానీ ఇంతవరకు అలాంటి మార్పులు ఏమీ జరగక పోవడంతో ఆలయ నిర్వహణలో అసలు ఏం జరుగుతుందోనని కాలనీవాసులు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. దాతల నుండి వచ్చిన విరాళాలు, ఆలయ నికర నిలువలు, బ్యాంకు డిపాజిట్లు, ఆలయ నిర్వహణ ఖర్చులకు లెక్కలు లేవు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నటు వంటి ఆలయ కమిటీని రద్దు చేసి వనస్థలిపురం ఫేస్ వన్, ఫేస్ టు కాలనీ వాసుల సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఎక్కడలేని విధంగా వనస్థలిపురం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కమిటీ నిర్వాహణ 25 సంవత్సరాలుగా కొనసాగుతుందంటే దాదాపు 40 ఏళ్ల క్రితం అప్పటి కాలనీ పెద్దలు ఖచ్చితమైన నిబంధనలను ఉన్న అంశాలను ప్రస్తుత కమిటీ ఎందుకు పరిగణలోకి స్థానికులు ప్రశ్నిస్తున్నారు . అదేవిధంగా దేవాలయం నిర్మాణం పూర్తయిన సందర్భంలో అప్పటి కాలనీ పెద్దలు పాలకవర్గంలో కాలనీ వాసులు వనస్థలిపురం ఫేస్-1, ఫేస్-2 వాసులు మాత్రమే కమిటీ సభ్యులుగా ఉండాలని తీర్మానం చేశారని కాలనీవాసులు గుర్తు చేశారు. ఈ యొక్క కమిటీ ఆధ్వర్యంలో జరిగే లావాదేవీలు, ప్రతి కార్యక్రమం అసోసియేషన్ జవాబుదారీ అని, అకౌంటబుల్ అని, కాలనీ వాసుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగిందని, ప్రస్తుతం కాలనీ వాసులు స్పష్టంగా చెప్తున్నారు. ఈ పరిణామాలు జరుగుతున్న క్రమంలో బుధవారం వనస్థలిపురం ఫేస్ 1, ఫేస్ 2 కాలనీ వాసులు వనస్థలిపురం శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంకు సంబంధించినటు వంటి నిర్వహణ విషయంలో అనేక ఆరోపణలు ఉన్నాయని, ఆరోపణలు అన్నిటిని కాలనీవాసుల సమక్షంలో నివృత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు ఆలయ కమిటీకి సంబంధించిన పలు అంశాలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కొందరు కాలనీ వాసులు గడిచిన దాదాపు 25 సంవత్సరాలకు సంబంధించిన ఆలయ కమిటీ నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను కాలనీవాసుల సమక్షంలోనే వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఫేస్ 1, ఫేస్ 2 కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శక్య తండా,మైనంపల్లి గ్రామలలో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యేబాలు నాయక్



దేవరకొండ మే 07 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని శక్య తండాలో 10లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మైనంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పీఏసిఎస్ చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిడిఓ డానియల్, స్పెషల్ ఆఫీసర్ శంకర్,మాజీ సర్పంచులు పాండు నాయక్,ఆంజనేయులు,శ్రీను నాయక్,శంసిర్ అలీ, లక్ష్మణ్ నాయక్,అంజయ్య,వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## యమహా షోరూమ్ ను ప్రారంభించిన
## ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్

మిర్యాలగూడ , మే 7:-( వార్త మిర్రర్) అందుబాటు దరలలో బైక్ లు ఉంచాలని ఎంపీ కుందూరు రఘువీర్రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడ సాగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నా యమహా షోరూమ్ నుఅంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు నచ్చిన విదంగా బైక్ లు అందుబాటులో ఉంచాలన్నారు. యువకులకు, మహిళలకు ఉపయోగించే విదంగా ద్విచక్ర వాహనాలు ఉండాలన్నారు. సరసమైన ధరలకు బైకులు ఇవ్వాలన్నారు. కొత్త టెక్నాలజీతో వాహనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో యమహా షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్, కాంగ్రెస్ నాయకులు ముజ్జ రామకృష్ణ, తెలంగాణ సేల్స్ హెడ్ సత్యనారాయణ, కమలాకర్, నల్గొండ యమహా మెయిన్ బ్రాంచ్ హెడ్ హేమందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పిసిసి మాజీ సభ్యులు పగిడి రామలింగయ్యయాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, చంద్రారెడ్డి, త్రిపురారం మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు నజీమ్, దేశిడి శేఖర్రెడ్డి, తలకొప్పుల సైదులు, ఎంఎ సలీం, అరిఫ్, కుందూరు నరసింహారెడ్డి మైలారుశెట్టి సైదయ్య, పాల్గొన్నారు.



## కల్పవల్లి కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి
## జాతర పోస్టర్లు విడుదల చేసిన మాజీ మంత్రి జానారెడ్డి

### ఈనెల 17 నుండి 19 వరకు జాతర

మిర్యాలగూడ(దామరచర్ల) మే 7:- (వార్త మిర్రర్) గిరిజనుల ఆరాధ్య దైవం, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి అని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని కల్లేపల్లి దేవాలయం ప్రాంగణం వద్ద జాతర వాల్ పోస్టర్లను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకోసారి బంగారు మైసమ్మ తల్లి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు, గిరిజనేతరులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తమ చిన్నతనం నుండి కల్ల పెల్లి మైసమ్మ దేవాలయాన్ని దర్శిస్తూ ఉంటామన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే దేవతగా, తెలుగు రాష్ట్రాల ప్రజల విశ్వాసాన్ని చురగున్న కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానాన్ని ఇప్పటికే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సకల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నాయకులను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ దస్రునాయక్, ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్, ధీరవత్ వెంకటేశ్వర్లు, నెహ్రూనాయక్, రామ్మోహన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## బిపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధనలో పాల్గొన్న సబితా

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి...మే 7 :

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద నేడు స్వామివారి 332వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం వీర బ్రహ్మంగారి కమిటీ చైర్మన్ పసునూరి బిక్షపతి చారి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , శీను నాయక్, భూపాల్ రెడ్డి, డిప్లాల్ చౌహాన్ సిద్దాల భారత్, వీర రాఘవరెడ్డి సిలివేరు సాంబశివ, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రాగి ఫణి అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి వల్లోజు బ్రహ్మచారి, దయానంద చారి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం నిల్వ విషయంలో మిల్లర్స్ ప్రభుత్వానికి సహకరించాలి


### ఎమ్మెల్యే బిఎల్ఆర్

### మిల్లర్లు ధాన్యం ఆన్ లోడింగ్ వేగవంతం చెయాలి

### అదనపు కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ, మే 7:-( వార్త మిర్రర్) ధాన్యం కొనుగోలులో, నిల్వ చేసే విషయంలో ప్రభుత్వానికి రైస్ మిల్లర్స్ సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ భవనంలో బుధవారం జరిగిన రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిల్లర్స్ అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. సమావేశంలోనల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్-కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద దిగుమతి చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూధన్, బండారు కుశలయ్య, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరామన చౌదరి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఘంట సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృతి



గుడిపల్లి మే 07 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో బుధవారం ఉదయం భారీ ఈదురుగాలితో వర్షం రావడంతో విద్యుత్ తీగలు తెగి పొలాల్లో పడిపోయాయి. రోజువారిగానే కాపరిలు దాదాపు వందల బర్రెలను వివిధ రకాల జంతువులను మేత నిమిత్తమ్ము తీసుకుపోతారు. కానీ ప్రమాదవశత్తు రెండు గేదలు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. బాధితులు కంభంపాటి శ్రీనయ్య. తల్లి సరస్వతమ్మ చెప్పిన వివరాల ప్రకారం వర్షం వచ్చి దాదాపు 10 గంటలవుతున్న తెగిన తీగలను పట్టించుకో పోవడం గ్రామ కరెంటు అధికారి పై అధికారులు ప్రాణాలు పోయేదాకా ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహరించడం ఇప్పటికీ చాలా సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోలేదని వారు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఈరోజు రెండు గేదెల ప్రాణాలు ఇలా వ్యవహరిస్తే మనుషులు ప్రాణాలు కూడా పోతాయని చిటికలో నా ప్రాణం కూడా పోయేదని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. నా జీవనదారం పూర్తిగా వాటిపైనే ఆధారపడి బ్రతుకుతున్నానని కుటుంబ సభ్యులు ఇప్పటికైనా అధికారులు స్పందించి వాళ్లకు తగిన నష్టపారిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే కరెంటు ఆఫీసుల ముందు ఆందోళన దిగుతామని వాళ్ళు అన్నారు.



## లాలాపేట్ లో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 7 : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 336వ ఆరాధన మహోత్సవం బుధవారం లాలాపేటలో వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి కృప ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం యుద్రవరం వెంకటేశ్వర దారి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో జలాల్పురం సదానంద్ చారి, జిలాల్పురం గౌరీ శంకర్, ఓంకార్ చారి, జలాల్పురం సాయికుమార్, అయ్యప్ప దారితో పాటు బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?

## ప్రభుత్వ అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల ఫ్లెక్సీ, బోర్డులను తొలగించిన ఎస్ఎఫ్ఐ



దేవరకొండ మే 07 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాలకు దేవరకొండ లో పర్మిషన్ లేకుండా ముందస్తు ఫ్లెక్సీ బ్యానర్స్ అంటించిన వాటిని తొలగిస్తూ అడ్మిషన్స్ సెంటర్ కు తాళం వేసిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ....కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో, ఐపీఎల్, ఐఐటి, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఇప్పటికే ఫ్లెక్సీ, బ్రోచర్స్ వివిధ రకాలుగా ప్రచారం చేయడం నిబంధన ప్రకారం విరుద్ధం జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు అనుమతి లేదని ప్రకటించిన వాళ్ళు ప్రచారం కొనసాగించడం సరైనది కాదన్నారు వాళ్లు చూపెట్టే పాఠశాల బిల్డింగ్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాలేదు విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకుండా ఇప్పటికే అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయల ఫీజులు, ర్యాంకుల కోసమే ఆలోచిస్తూ ఈ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడదామని కార్పొరేట్ ముసుగులో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం స్పెషల్ పర్మిషన్ కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు వీటన్నిటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ గమనంలో ఉంచుకొని విద్యను వ్యాపారం కాకుండా విద్యార్థులను, తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని శ్రీ చైతన్య పాఠశాల స్పెషల్ పర్మిషన్ ఫైల్ ను రిజెక్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ నాయకుల సపోర్టుతో ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, సి. హెచ్ కార్తీక్, అర్జున్,నాని, మనోహర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెట్టుతండా లో నూతన గోదాం ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

### మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, ట్రైకర్ నిధులతో నూతన గోదాం నిర్మాణం



దేవరకొండ మే 07 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని మర్రి చెట్టుతండా గ్రామంలో 15లక్షల రూపాయల వ్యయంతో మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు ట్రైకర్ నిధులతో నిర్మించిన గోదాంను నాబార్డ్ సూర్యాపేట డీడీఎం రవీందర్ నాయక్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం ను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం.రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల జీవితాలు మారుతాయి, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయి రాష్ట్రంలో ఈ పథకం ఒక గేమ్ చేంజర్ గా మిగులుతుంది.నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నాం.శాసన సభ ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ ఇచ్చిన ముదిగొండ, తెల్దేవారి పల్లి,ఉమ్మడి మైనంపల్లి గ్రామాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,నాబార్డ్ డీడీఎం సూర్యాపేట రవీందర్ నాయక్, పీఏసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,కొంద్ర శ్రీశైలం యాదవ్, ఎంపిడిఓ డానియల్, స్పెషల్ ఆఫీసర్ శంకర్, మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ సీత్యా నాయక్,మాజీ కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచులు మాజీ పాండు నాయక్,ఆంజనేయులు,శ్రీను నాయక్,శంసిర్ ఆలీ, లక్ష్మణ్ నాయక్,అంజయ్య,వెంకటయ్య, నాబార్డ్ డైరెక్టర్లు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని వైటీపీఎస్ భూ నిర్వాసితుల ఆందోళన

### మాజీ సర్పంచ్ కుటుంబంపై విచారణ చేపట్టాలంటూ

### సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు



మిర్యాలగూడ మే 7 :-( వార్త మిర్రర్) విలువైన తమ భూములను, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం కేటాయించిన పక్కా భవనాలు నిర్మాణం చేపడతామంటూ కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తి అదనంగా లక్షల రూపాయలు వసూలు చేయడమే గాక వచ్చిన డబ్బుల్లో కూడా సక్రమంగా అందజేయకుండా ఇబ్బందులు పెడుతున్నాడని, నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో అక్రమంగా కబ్జాలకు పాల్పడుతూ నిర్మాణాలు చేపడుతున్న మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులపై పూర్తి విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసిత గ్రామాల ప్రజలు బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదాద్రి పవర్ స్టేషన్ నిర్మాణంలో కాపుర తండా, మోదులకుంట గ్రామాల ప్రజలు పూర్తిగా వ్యవసాయ భూములు పొలాలు కోల్పోవడంతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ప్రభుత్వం వారికి పరిహారం చెల్లించడంతోపాటు సకల సౌకర్యాలతో పక్కా గృహాల నిర్మాణం కోసం దామరచర్ల మండలంలోని శాంతినగర్ సమీపంలో భూమిని కొనుగోలుకి చేసి 180మందికి కేటాయించింది. ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది.ఇళ్ల నిర్మాణాన్ని తమ పూర్తి చేస్తామంటూ అప్పటి గ్రామ సర్పంచ్ రూపవత్ నాన్కు, ఆమె భర్త ఈశ్వర్, కుమారుడు విజయ్ లు నమ్మబలికి కాంట్రాక్టర్ అవతారం ఎత్తారని గ్రామస్తులు తెలిపారు. డిడి కట్టాలంటూ మభ్యపెట్టి ఒక్కొక్కరి వద్ద రూ 5,400 లు వసూలు చేశారని, నమ్మకం కుదిరి ఎందుకు బాండ్ పేపర్లు కూడా రాసిచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎవరింటిని వారే నిర్మించుకోవాలని తెలపడంతో తాము అప్పుచేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేశామని, నిర్మాణాలు పూర్తయి మూడు సంవత్సరాలు దాటిన ఇంతవరకు పూర్తిస్థాయిలో ఐదు లక్షలు అందజేయలేదని, ఒక్కొక్కరి నుండి లక్షకు పైగా జిఎస్టి పేరిట మినహాయింపు చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయం అడిగితే తమపై దౌర్జన్యానికి దిగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకుల అండదండలతో ఇష్టా రీతిలో వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ హయాంలోనే అధికారులకు విన్నవించినప్పటికీ ఎవరు పట్టించుకోలేదని వాపోయారు. వీటితోపాటు నిర్వాసితుల కాలనీలో పార్కు,గ్రంథాలయం తదితర సౌకర్యాల కోసం ఏర్పాటుచేసిన భూముల్లో సదరు మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల అక్రమాలకు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు సహాయ సహకారాలు అందజేస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వ్యవహారంపై పూర్తిగా విచారణ జరిపి తమ డబ్బులు తమకు ఇప్పించాలని, అక్రమాలకు పాల్పడ్డ కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జి సుర,ఆర్ రాము,శివ, దేవులా, ప్రసాద్,,చందు, పి.సైదయ్య, గంధం లింగయ్య, పి రమేష్, జే నారాయణ పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ని ఉగ్రవాద 8 శిబిరాలను కూల్చిన ఇండియన్ ఆర్మీ.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 07

భారత హిందూ పౌరులను పహాల్గాం లో ఉగ్రవాదులు 26 మందిని పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్లోని ఉగ్రవాద 8 శిబిరాలను కూల్చిన ఇండియన్ ఆర్మీకి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తూ బానోసంచ కాలవటమైనది పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది.దేశం గర్విస్తుంది దేశ పౌరులంతా మీ త్రివిధ దళాల సైన్యనికి అండగా ఉంటారు.లక్షలాది మంది హిందు మహిళలను తెరచి పిల్లలను యువకులను నిర్ధాక్షణంగా చంపి పాకిస్తాన్లో 33 శాతం ఉన్న హిందువులు నేడు కేవలం ఒక శాతానికి పడిపోయిన పరిస్థితి చూస్తే అక్కడ హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది.అందుకే పాకిస్తాన్ భారత్ వైపు చూడకుండా చుక్కలు చూపించాలి.పాకిస్తాన్ ను మూడు ముక్కలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆశిస్తున్నది దశాబ్దాల తరబడి పాకిస్తాన్,బంగ్లాదేశ్ నుండి చోరబాటుదారులు భారత్ లో కి వచ్చి అంతర్గతగా అనేక రాష్ట్రాల్లో హిందువుల పై దాడులు చేస్తున్నారు. ఇదే అదనుగా భారతలో అక్రమ చొరబాటు దారులని వేరువేయాలని ప్రపంచానికి ఉగ్రవాదాన్ని ,తీవ్రవాదాన్ని తయారుచేసి అందిస్తున్న ఈ పాపిస్తాన్ని ప్రపంచ పటంలో లేకుండా చేయాలని సైన్యాన్ని వేడుకుంటున్నాం నరేంద్ర మోడీ సారధ్యంలో ఈ దేశం కోసం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేసి సఫలీకృతులైనారు.ఇదే అదనుగా పాకిస్తాన్ పై యుద్ధం చేయవలసిందే సమీపంలో భారత్ వైపు ఏ దేశం చూడకుండా జవాబు ఇవ్వాలి పాకిస్తాన్ ఉగ్రవాదుల వాదుల పాపాలు పండినవి మూల్యం చెల్లించక తప్పదు భారత్ అనుకూలంగా పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భానాసంచా కాల్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్,చినుకుని మల్లేష్ యాదవ్,ఉడుగువెంకటేశం గౌడ్,మునగాల తిరుపతిరెడ్డి, మన్నె ప్రతాపరెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ,రాధారం సత్తయ్య,కాసుల వెంకటేశం గౌడ్, వనం ధనుంజయ,గోశిక పురుషోత్తం, అల్మాస్ పేట గౌతమ్, ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి,తేలుకుంట్ల శ్రీధర్ బాబు కుమార్, సప్పిడి లింగారెడ్డి, బడుగు కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, పోలోజు భాస్కరచారి,జాల మల్లేష్, యాదవ్, పిశాటి దామోదర్ రెడ్డి, తాటి శ్రీనివాస్,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు..

## పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానమే ఆపరేషన్ "సిందూర్" వల్లారపు శ్రీనివాస్.



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 7 ....నేటి తెల్ల వారుజా మున పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన ఆపరేషన్ "సిందూర్" మన భారతదేశ శక్తి సామర్థ్యాలను, మన త్రివధ దళాల పరాక్రమాన్ని ప్రపంచానికి చాటాయన్నారు తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైన్యానికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తుందని వల్లారపు శ్రీనివాస్ పేర్కొన్నారు.పహల్గమ్ లో అమానవీయంగా ఉగ్రవాదులు కాల్చిచంపిన ఘాతుకాన్ని భారతీయులెవరూ సహించరని, ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో చేపట్టిన గొప్ప ఆపరేషన్ గా వల్లారపు శ్రీనివాస్ అభివర్ణించారు.పాకిస్తాన్ లో దాక్కున్న చివరి ఉగ్రవాదిని అంతమందించేదాకా ఈదాడిని భారత దేశం ఆపకూడదని కోరారు.



## ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత ఆర్మీకి శతకోటి వందనాలు

### ఉగ్రవాదం ఎక్కడ ఉన్న అంతం చేయాలి - బండారు మనుదీప్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదమూ మోపిన భారత ఆర్మీకి శతకోటి వందనాలు అని అన్నారు బండారు మణిదీప్ పెహల్గం లో అమాయక ప్రజలను ప్రాణాలను బలి తీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలపై రెట్టింపు దీటుగా సమాధానం ఇచ్చిన భారత ఆర్మీకి కృతజ్ఞతలు తెలిపారు.దేశంలో ఉగ్రవాదం ఎక్కడ ఉన్న నామరూపాలు లేకుండా అరికట్టాలన్నారు. భారత్ వైపు చూడాలంటే ఉగ్రవాదానికి వణుకు పుట్టాలని అన్నారు ప్రముఖ రియాల్టర్ బండారు మణిదీప్